**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ),**

**కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, గవర్నరుపేట, విజయవాడ- 520002.**

**ప్రచురణార్థము**

**తేదీ: 29.08.2025**

**"గ్రీవెన్స్ డే"లో అర్జీలు స్వీకరించిన సిఆర్డిఏ అడిషనల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్**

రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సిఆర్డిఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. వార్షిక కౌలు చెల్లింపు, ల్యాండ్ పూలింగ్ స్కీం, నెగోషియేటెడ్ సెటిల్మెంట్ పాలసీ(NSP), రిటర్నబుల్ ప్లాట్ల అలాట్‌మెంట్, రిజిస్ట్రేషన్, అసైన్డ్ ల్యాండ్ సమస్యలు, గ్రామకంఠాలు తదితర సమస్యల గురించి పలువురు రాజధాని ప్రాంతవాసులు తమ అర్జీలను "గ్రీవెన్స్ డే"లో అడిషనల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ గారికి అందజేశారు. అర్జీదారులు అందజేసిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ గారు అర్జీదారులకు తెలియజేశారు. వార్షిక కౌలు సంబంధిత అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏపీ సిఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అర్జీదారులు తెలియజేసిన పలు ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారం చూపారు. సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని అదనపు కమిషనర్ గారు సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రీవెన్స్ డేలో 59 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు.

గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఇవి:

1.అమరావతిలో భూమి వ్యవహారాలు = 55

2. సామాజిక సంక్షేమం = 2

3. డెవలప్మెంట్ ప్రమోషన్ = 1

4. ఎస్టేట్స్ = 1

గ్రీవెన్స్ డేలో గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్(GRM) నోడల్ అధికారి పి.జయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.శేషిరెడ్డి, కే.ఎస్.భాగ్యరేఖ, పి. పద్మావతి, ఏ.జి.చిన్ని కృష్ణ, జి. రవీందర్, జి. భీమారావు, సిఆర్డిఏ సామాజిక సంక్షేమ విభాగ DCDO బొర్రా శ్రీనివాసరావు, సర్వే విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ జి.పాండురంగ రావు రామకృష్ణన్, డెవలప్మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జాయింట్ డైరెక్టర్ సి.హెచ్. మధుసూధనరావు, IT విభాగ ప్రాజెక్టు మేనేజర్ ఎం.లక్ష్మి ప్రసన్న, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపీ సిఆర్డిఏ.**

ఈనాడు
epaper.eenadu.net

# రాజధాని రైతుల సమస్యలపై అలసత్వం చూపొద్దు

**తుళ్లూరు, న్యూస్‌టుడే:** అమరావతిలో రైతులు, రైతు కూలీలు, స్థానికుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం తుళ్లూరులో నిర్వహించిన సీఆర్డీఏ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 59 అర్జీలు వచ్చాయి. సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ అర్జీదారుల సమస్యలను తెలుసుకుని.. పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. వార్షిక కౌలు చెల్లింపులు, ఎన్ఎస్పీ, రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపులు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లు, అసైన్డ్ భూముల సమస్యలపై అర్జీలు అందాయి. సమస్యల పరిష్కారంలో ఎట్టి పరిస్థితుల్లో సిబ్బంది అలసత్వం చూపొద్దని హెచ్చరించారు. సీఆర్డీఏ గ్రీవెన్స్ నిర్వహణ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు, ఐ.టి, సర్వే, అభివృద్ధి, సామాజిక సంక్షేమ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న సీఆర్డీఏ అదనపు కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్

Date : 30/08/2025 EditionName : ANDHRA PRADESH( AMARAVATI GUNTUR ) PageNo :